---

# దిమ్మరి గాకేల మాను ధీరుడైన కోనేటి

ప: దిమ్మరి గాకేల మాను ధీరుడైన కోనేటి తిమ్మడు దా లోకమెల్ల దిరుగాడువాడు

చ: తోరమైన ముత్యాల తొళసి పూసల పెద్ద పేరు దనవురముపై బెట్టినవాడు

గారవంపు బచ్చుబట్ట గట్టినవాడు వో య్యారపు గొల్లెతల గూడాడినట్టివాడు

చ: పీలిచుట్టుదలవాడు పెదపెద కన్నుల వాలుజూపుల సిరికి వలచువాడు

జాలిబెట్టి లోకమెల్ల జట్టిగొన్నవాడు తా నేలనుండి మింటబాఱ గాలు చాచువాడు

చ: కొండ మోచినట్టి వాడు కొండ వేల నెత్తువాడు కొండంత రాకాసుల గొట్టినవాడు

కొండవంటి దొరయైన కొండల కోనేటి వాడు కొండమోపరుల నెల్ల గూడపెట్టినాడు

www.telugump3.org



Contributed By: Somayajulu Sistla